రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇస్తున్న రాజమహేంద్రనాయక్

రక్తదానంతో బాధితులను కాపాడొచ్చు : డీసీపీ

పాలకుర్తి అక్టోబర్ 26: రక్తదాతలు ప్రాణదాతలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. పోలీ సు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులను గుర్తు చేసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు రక్తం కొరత నెలకొనడంతో ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలన్నారు. అతి వేగం ప్రమాదకరమని సూచించారు జనగామ, వర్ధన్నపేట ఏసీపీలు పార్థసారథి, అంబటి నర్సయ్య, సీఐలు గట్ల మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ఎస్సైలు దూలం పవన్‌కుమార్, ఎం రాజు, సృజన్‌కుమార్, చింత రాజు, ఎం లింగారెడ్డి, శ్రావణ్‌కుమార్, బానోత్ రాంచరణ్, చందర్, బొజ్జ నరేశ్, రాజుకుమార్, పాల్గొన్నారు.

జనగామ పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : జనగామ పట్టణాభివృద్ధి సంస్థ (జుడా)ను ఏర్పాటు చేయాలని జేఏసీ జిల్లా కన్వీనర్ మంగళంపల్లి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 13 కొత్త పట్టణాభివృద్ధి సంస్థల జాబితాలో జనగామకు చోటు లేకపోవడం బాధాకరమని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా జనగామ పట్టణ అభివృద్ధికి నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక కాలనీల ఏర్పాటు ఊసే లేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇద్దరు కలిసి జనగామ పట్టణాభివృద్ధి సంస్థ (జుడా) ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేకుంటే జేఏసీ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ లావణ్యారెడ్డి

చిల్లరకాంటాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 26 : గ్రామాల్లో చిల్లర కాం టాలు నిర్వ హిస్తూ రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని మార్కెట్ చైర్‌పర్సన్ జూలు కుంట్ల లావణ్యా శిరీష్‌రెడ్డి అ న్నారు. శనివారం స్థానిక మా ర్కెట్ కార్యాలయంలో ట్రెడర్స్ తో సమావేశం నిర్వహిం చారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌లోనే కొనుగోలు చేసి సహకరించాలని కోరారు. పంటల కొనుగోలులో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని ఆమె కోరారు. మార్కెట్ నుంచి లైసెన్స్ పొందిన వారు మాత్రమే పంటలను కొనుగోలు చేయాలన్నారు. మార్కెట్ సెక్రటరీ జన్ను భాస్కర్, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, సొసైటీ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు కుమారస్వామి, కిరణ్, యశ్వంత్, వసంత్, ఆయేషా బేగం, వెంకటేశ్వర్లు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లు సీజ్

పోలీసులు సీజ్ చేసిన టిప్పర్లు

దేవరుప్పుల, అక్టోబర్ 26: మండలంలోని ధర్మగడ్డ తండాలో అక్రమంగా టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తుండగా పోలీసులు సీజ్ చేశారు. వీటికి ప్రభుత్వం నుంచి అనుమతులు లేకపోవడంతో ఠాణాకు తరలించినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. ప్రైవేటు భూముల నుంచి మొరం తరలిస్తున్నా, అనుమతి లేకపోవడంతో చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు టిప్పర్లను స్వాధీనం చేసినట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తానేదార్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లావణ్యారెడ్డి

తరిగొప్పులలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లనాగుల శ్వేత

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు లేకుండా చూడాలి

స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ లావణ్యారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు లేకుండా చూడాలని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తానేదార్‌పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. సన్న ధాన్యం ఓ వైపు, దొడ్డు ధాన్యం మరోవైపు ఉండేలా చూడాలన్నారు. టార్పాలిన్ల అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు ఆమె సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రికార్డులు నిర్వహించడంతోపాటు రైతుల ఫోన్ నంబర్లను రాయాలన్నారు. దొడ్డు ధాన్యం క్వింటాలుకు రూ.2350, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని లావాణ్యారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా తాటికొండలో ఐకేపీ సాధన గ్రామైక్య సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం కవిత ప్రారంభించారు. ఏపీఎం కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, మార్కె ట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు బెలిదె వెంకన్న, మంతన ఇంద్రసేనారెడ్డి, దుంపల పద్మారెడ్డి, శిరీష్, డైరెక్టర్లు కుమారస్వామి, ఏఈవో శ్రీవాణి, మంతెన రమాదేవి, సరిత, మాచర్ల స్రవంతి, సీసీలు రజని, పావని, తాటికొండలో ఎన్.స్వప్న బీ మమత, లక్ష్మి, రమ, కట్టమల్లు, రత్నాకర్ రెడ్డి, పండుగ బద్రి పాల్గొన్నారు.

అలీంపూర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రామారావునాయక్

కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తనిఖీ చేశారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేర్వేరుగా ఉంచాలని, రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ధాన్యంలో తేమ శాతాన్ని, నిర్వాహకులు వద్ద ఉన్న రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని ఆయన తెలిపారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాలపల్లి, రామచంద్రాపూర్, కొనేన్నె, పడమటి కేశవాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, అలీంపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రామారావునాయక్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు మౌలిక వసతులతోపాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మపర్సన్ నల్లనాగుల శ్వేత, డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు బొత్తలపర్రె, భోజ్యాతండా, మాన్‌సింగ్‌తండా, అంకుషాపూర్, సోలిపూర్, పోతా రం, అక్కరాజుపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, ప్యాక్స్ డైరెక్టర్స్ నాగపురి కిషన్‌గౌడ్, అర్జున సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరాచారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, దామెర లుకా, కత్తుల సాయిరెడ్డి, సుంకరి యాదగిరి యాదవ్, బృంగి శివకుమార్, బైకాని బాల్‌రాజ్ యాదవ్, పండుగ కనకయ్య, ఏడేల్లి శ్రావణ్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అర్జున అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం


సత్యనారాయణను పరామర్శిస్తున్న బూడిద గోపి

దేవరుప్పుల, అక్టోబర్ 26: రెండేండ్ల క్రితం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో ఇచ్చిన హామీ మేరకు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గాయపడిన బాధితులకు ప్రముఖ వైద్యులు సిగ విజయ్‌కుమార్‌గౌడ్ ఉచితంగా ఆపరేషన్లు చేయించడం అభినందనీయమని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఊడుగు సత్యనారాయణ తాటిచెట్టుపై నుంచి పడడంతో వెన్ను పూస విరిగి నడవలేని స్థితికి చేరారు. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌లోని సుప్రజ దవాఖాన ఎండీ సిగ విజయ్‌కుమార్‌గౌడ్ రూ.6 లక్షల వ్యయంతో వెన్నెముక ఆపరేషన్ చేయించారు. బాధితుడికి ఆర్థిక భారం పడకుండా ఆపరేషన్ చేయించారని బూడిద గోపి తెలిపారు. రెండేళ్లలో సుమారు 60 మంది గీత కార్మికులకు రూ. 2 కోట్ల విలువైన వైద్య సేవలు అందించారని ఆయన వివరించారు.

ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

దేవరుప్పుల, అక్టోబర్ 26: ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నందున మండలంలోని ఆర్యవైశ్య సభ్యులంతా తరలిరావాలని జిల్లా ఉపాధ్యక్షుడు బుక్క రామయ్య కోరారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంతో శనివారం ఆయన మాట్లాడారు. జిల్లా కార్యవర్గంలో మండలానికి ప్రాధాన్యమిచ్చిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు వనమాల సోమలింగం, ఇరుకుల్ల సతీశ్, బుక్క యాదగిరి, మాశెట్టి లచ్చయ్య, బుక్క రమేశ్, బుక్క అనంతలక్ష్మి, తాటిశెటి రవి, ఇరుకుల్ల సంధ్య, బల్లి సోమశేఖర్, మాశెట్టి పద్మ, గజ్జి వసంత, మాయ సంతోష్ పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండితే ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : 18 ఏళ్లుపైబడిన యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) ప్రోగ్రాం కింద ఎలక్టోరల్ రోల్‌లో పేరు నమోదు, వారి వివరాలు సరిదిద్దడం, మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడానికి నోడల్ అధికారిగా డీఆర్డీవో వసంతను నియమించినట్లు తెలిపారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. నవంబర్ 1వ తేదీన జిల్లాలోని ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో ఓటరు నమోదు కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి సమన్వయ అధికారులుగా డీఈవో, డీఐఈవో, అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, ఈఆర్‌వో లేదా ఏఈఆర్‌వోలుగా ఉంటారని తెలిపారు. నవంబర్ 2న జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి, ఉపాధి అధికారి నేతృత్వంలో బూత్ లెవెల్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంప్స్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. నవంబర్ 7న గిరిజన గ్రామాల్లో ఆ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 8న అడిషనల్ పీడీ–డీఆర్డీవో, మెప్మా పీడీ సమక్షంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొదటిసారిగా ఓటరుగా నమోదయ్యే వారితో పాటు కొత్తగా పెళ్లయిన మహిళలను ఓటరుగా నమోదు చేయిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అదేరోజు మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమశాఖ అధికారి, అడిషనల్ పీడీ–డీఆర్డీవో, మెప్మా పీడీ ఆధ్వర్యంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిలో రంగోలి, మెహందీ పోటీలుంటాయని తెలిపారు. నవంబర్ 12న కళాశాలల్లో భవిష్యత్‌లో ఓటరుగా మారే విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. 19న పాఠశాల, బూత్ లెవెల్ అధికారుల ఆధ్వర్యంలో ఎలక్టోరల్ విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారని తెలిపారు. నవంబర్ 26న డీసీపీ, మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, అడిషనల్ పీడీ–డీఆర్డీవో, మెప్మా పీడీ, ఎన్జీవోల ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో 2కే ర్యాలీలు ఉంటాయన్నారు.

వైభవంగా బుగులు వేంకటేశ్వరుడి వార కల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిల్పూరు,అక్టోబర్ 26 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి వార కల్యాణం శనివారం ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కొనసాగించారు. అనంతరం హనుమకొండ జిల్లా దామెరకు చెందిన చల్ల రామచంద్రారెడ్డి–రమ, కుమారుడు విజయచందర్‌రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈవో మోహన్‌బాబు, ఆలయ శాశ్వతదాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మి–మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది కుర్రెంల మోహన్, వీరన్న, మహేశ్, విశాల్, అజయ్, కృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఏడీఏ

వ్యవసాయ శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ ఏడీఏగా బాధ్యతలు చేపట్టిన వసంత సుగుణ శనివారం మండల అధికారులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్ ఏవోలు నజీరుద్దీన్, చందన్ కుమార్, ఏఈవోలు వినయ్‌కుమార్, నరసింహులు, యాకూబ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : జనగామ రైల్వే స్టేషన్‌కు సమీపంలో శనివారం స్థానిక ధర్మకంచ ఏరియాకు చెందిన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు పాలమాకుల నర్సయ్య (60) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ కాజీపేట హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నర్సయ్య మనస్తాపంతో కాజీపేట వైపు వెళుతున్న తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఆర్పీ కానిస్టేబుల్స్ సీహెచ్ రాఘవేందర్, సీహెచ్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కడవెండిలో ఐదుగురు పేకాటరాయుళ్లపై కేసు నమోదు

దేవరుప్పుల, అక్టోబర్ 26: మండలంలోని కడవెండిలో పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. శనివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో కడవెండిలోని ఎస్సీ కాలనీలో ఒకచోట ఐదుగురు కూర్చుని పేకాట ఆడుతుండడంతో పోలీసులు గమనించి అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 2 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

కౌలు డబ్బులు అడిగినందుకు హత్యాయత్నం

ఇసుకబాయితండాలో ఘాతుకం

నర్మెట, అక్టోబర్ 26: భూమి కౌలు పైసలు అడిగినందుకు తమ్ముడిపై అన్న, వదిన, కూతురు, అల్లుడు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని ఇసుకబాయితండా గ్రామపంచాయతీలో శనివారం వెలుగు చూసింది. స్థానిక ఎఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకబాయితండాకు చెందిన బానోత్ సంజీవకు చెందిన వ్యవసాయ భూమిని అన్న బానోత్ లాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో కౌలు డబ్బులు ఇవ్వాలని పలుమార్లు లాలుని కోరగా ' నీకు జాగ లేదు.. ఇంకోసారి భూమి దగ్గరకు వస్తే చంపేస్తామని..' చంపేస్తామని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 21వ తేదీన రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న బానోత్ సంజీవపై అతడి అన్న లాలు, వదిన విజయ, అన్న అల్లుడు దరావత్ నరేశ్, కూతురు స్రవంతి దాడికి పాల్పడ్డారు. నిద్రపోతున్న సంజీవపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేయడంతో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సంజీవను అదే ఇంట్లోనే ఉంచి ఇంటికున్న తలుపులు, కిటికీలు మూసి వారు వెళ్లిపోయారు. ఈ రోజు ఉదయం గ్రామస్తులు సంజీవ కనిపించడం లేదని కొంతమంది అతడిని వెతకడం కోసం ఇంటి తలుపులు తీసి చూడగా రక్తం మడుగులో ఉన్న సంజీవను గుర్తించి వెంటనే 108 వాహనంలో జనగామలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. సంజీవ అత్త దూలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై వెంకట్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 26 : మండలంలోని నమిలిగొండకు చెందిన సముద్రాల శ్రీనివాస్‌కు చెందిన ఆవు శనివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. నమిలిగొండ శివారులోని ఆవును మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తాకి ఆవు మృతి చెందిందని బాధిత రైతు తెలిపారు. దీంతో సుమారు రూ.70 వేల విలువైన నష్టం జరిగిందన్నారు. విద్యుత్ వైర్లు కిందకు ఉండడంతోనే ఆవు షాక్‌కు గురై చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ అధికారులు పరిహారం అందించాలని ఆయన కోరారు.

మృతి చెందిన ఆవు వద్ద రోదిస్తున్న రైతు

ట్రెజరీ శాఖలో అడిషనల్ డైరెక్టర్ తనిఖీలు

యాస్మిన్ సుల్తానాకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీటీవో నర్సింహారెడ్డి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : జిల్లా కలెక్టరేట్‌లోని ట్రెజరీ ఆఫీస్‌లో శనివారం స్టేట్ ట్రెజరీ అడిషనల్ డైరెక్టర్ యాస్మిన్ సుల్తానా వార్షిక తనిఖీలు చేపట్టారు. ట్రెజరీ బిల్స్‌కు సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు యాస్మిన్ సుల్తానాతో పాటు వారి బృందానికి డీటీవో పీ నర్సింహారెడ్డి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, డీటీవో పీ నర్సింహారెడ్డి, ఏటీవోలు జీ రాజేంద్ర కుమార్, కమల, ఎస్‌టీవోలు పీ శ్రీనివాసులు, సునీత, శ్రీనివాస్, వరలక్ష్మి, డీటీవో కార్యాలయ ఉద్యోగులతో పాటు ఎస్‌టీవో స్టేషన్ ఘన్‌పూర్, కొడకండ్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమలకు బయలుదేరిన భక్తులు

హరినామ సంకీర్తనకు తరలివెళ్లిన భక్తులు

బచ్చన్నపేట, అక్టోబర్ 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమలలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనకు మండలంలోని బండనాగారానికి చెందిన భక్తులు పూజారి జంగిలి అంజనేయులు నేతృత్వంలో శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ హరినామ సంకీర్తనలో పాల్గొనేందుకు రామలింగేశ్వరస్వామి భజన మండలి భక్తులకు అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : జనగామ పట్టణానికి చెందిన త్రీవీలర్ ఆటో మెకానిక్ బోయిని కరుణాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులను త్రీవీలర్ ఆటో మెకానిక్ యూనియన్ నాయకులు శనివారం పరామర్శించారు. యూనియన్ తరపున రూ.లక్షా 30 వేలను సమీకరించి మృతుడి పిల్లల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎండీ మహమూద్, ఉపాధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి ఇట్టబోయిన రమేశ్, కోశాధికారి బాలస్వామి, సభ్యులు మహేశ్, కుమార్, మైపాల్, అనిల్, లక్ష్మణ్, యాకూబ్ పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథ ఆలయానికి విరాళం

ఆలయ కమిటీకి విరాళం అందిజేస్తున్న దాతలు

నర్మెట, అక్టోబర్ 26: కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన వేము ల శ్రీలక్ష్మీ సదానందం కూతుళ్లు నందిని, సింధు రూ.10,116 విరాళాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో జంగిటి అంజయ్య, రాజబోయిన లక్ష్మీనారాయణ, చల్ల మల్లయ్య, భూక్యా తిరుపతినాయక్, దేవులపల్లి ప్రతాప్, కొండ బాలయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, కందకట్ల వీరమల్లు, భూక్యా పపన్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 26 : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీఎన